



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

బుధవారం 24 డిసెంబర్ 2025 పేజీలు 8


# ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించే బాధ్యత సర్పంచ్‌లదే



సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

- రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన నడుస్తుంది
- తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్




కొటాలగూడ సర్పంచ్ శ్వేత వేమారెడ్డిని సన్మానిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23):** గ్రామ పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించి, పదవీ బాధ్యతలు స్వీకరించిన నూతన సర్పంచ్‌లకు శుభాకాంక్షలు అని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. మంగళవారం వికారాబాద్ మండలం కొటాలగూడ గ్రామ సర్పంచ్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన బచ్చంగారి శ్వేత సన్మాన కార్యక్రమానికి ఆయన హాజరైనారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే బాధ్యత సర్పంచ్ లపై ఉంటుందన్నారు. ఇప్పుడు గెలిచిన సర్పంచ్‌లు అదృష్టవంతులని, రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన నడుస్తూ ప్రజారంజక పరిపాలన జరుగుతున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు ఇప్పుడు పదవిలో ఉన్న సర్పంచ్ ల ద్వారా అమలవుతాయని తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గంలో 137 గ్రామ పంచాయితీలలో ఎన్నికలు జరిగితే, 105 స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారరని మరో తొమ్మిది మంది కాంగ్రెస్ పార్టీ రెబల్స్ కూడా మిగతా 2లో

నీటి కాలువలో ఆహార వ్యర్థాల పారబోత

# మైసమ్మగూడలో దుర్గంధం



ప్రజా ఆరోగ్యంపై ముప్పు

**మేడ్చల్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 23):** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మైసమ్మగూడ వార్డు కాలేజీలు, విద్యార్థి హాస్టళ్లకు పెట్టింది పేరు. ఈ ప్రాంతంలో వందల సంఖ్యలో ప్రైవేటు హాస్టళ్లు కొనసాగుతున్నాయి. అయితే, కొన్నిహాస్టళ్లు తమ వద్ద మిగిలిన ఆహార పదార్థాలను నేరుగా నీటి కాలువల్లో పారబోస్తుండటంతో పరిసర ప్రాంతాల్లో తీవ్ర అసౌకర్య పరిస్థితులు నెలకొన్నాయి.

**దుర్గంధంతో ప్రజలు ఇబ్బందులు:**

కాలువల్లో ఆహార వ్యర్థాలు పేరుకుపోవడంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. ఇళ్లలో నివసించలేని పరిస్థితి నెలకొందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో దుర్వాసన మరింత పెరిగి, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని చెబుతున్నారు.

**దోమల బెడద – వ్యాధుల భయం:**

వ్యర్థాల కారణంగా కాలువల్లో నీరు నిల్వవడంతో దోమలు విపరీతంగా వ్యాపిస్తున్నాయి. డెంగీ, మలేరియా వంటి వ్యాధుల ముప్పు పెరుగుతోందని మిగతా 2లో

# అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



- మ్మెల్యే కాలె యాదయ్య

**చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 23) :** రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ పరిధిలోని 50 చర్చీలకు రూ.17లక్షలను ఆయా చర్చీలా నిర్వాహకులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....కులమతాలకతీతంగా అన్ని వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రతి పండుగను ఆనందంగా జరుపుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందన్నారు. క్రిస్మస్ పండుగను క్రిస్టియన్ సోదరులు ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ మధుసూదన్‌రెడ్డి, ఆర్డీవో చంద్రకళ, తహసీల్దార్ కృష్ణయ్య, ముడిమ్యాల సోసైటి మాజీ చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, నాయకులు షాబాద్ దర్శన్, రవీందర్,నరేందర్, ఫాస్టర్లు తదితరులు ఉన్నారు.

# రైతు అవసరాలకు తగిన రుణాలు అందించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్




**రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (డిసెంబర్22) :** రైతుల అవసరాలకు తగిన రుణాలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. 2026-27 సంవత్సరానికి సంబంధించిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను ఖరారుపై మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి సాంకేతిక కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను రైతుల అవసరాలకు తగిన విధంగా ఉండాలని, గత సంవత్సరం కంటే 25 శాతానికి పెంచాలని, ప్రత్యేకంగా వరి, పత్తి, మొక్కజొన్న, కొన్ని నగదు పంటలకు పెంచాలని సూచించారు. జిల్లా అధికారులందరూ కమిటీకి తమ అభిప్రాయాలను తెలిపారు. రైతులకు మిగతా 2లో

# ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించే బాధ్యత సర్పంచ్‌లదే

**మొదటిపేజీ తరువాయి...**
సర్పంచ్ లుగా గెలిచారని తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ లుగా విజయం సాధించారంటే దానికి కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటుగా ప్రజలకు మాపై ఉన్న నమ్మకం, విశ్వాసం అని అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత బస్సు ప్రయాణం, ఫ్రీ కరంటు, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు, నూతన ఉద్యోగాలు భర్తీ చేయడం, ఇందిరమ్మ ఇళ్ళు వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారుఇంకా కొన్ని హామీలు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు.

# అభివృద్ధిలో అండగా ఉంటాం

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి**



**షాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23)** నూతనంగా గెలిచిన సర్పంచ్ లకు అభివృద్ధి లో అండగా ఉంటాం, నిరంతరం ప్రజల్లోనే ఉండి ఆదర్శవంతంగా పనిచేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం సంకేపల్లి గూడ గ్రామ సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య వార్డు సభ్యులతో కలిసి ఎమ్మెల్యే యాదయ్య, మధుసూదన్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య, మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... నూతనంగా గ్రామాల్లో గెలిచిన సర్పంచు లకు ప్రభుత్వం పరంగా, అధికార పార్టీ పరంగా అభివృద్ధిలో అండగా నిలబడతామన్నారు. మీ గ్రామాలను అభి వృద్ధి చేసుకునేందుకు నిరంతరం శ్రమించా లని నిత్యం ప్రజల్లో ఉండి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఆదర్శవం తంగా గ్రామాలను అభివృద్ధి చేసుకొని మంచి పేరు తెచ్చుకోవా లని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, ఉపసర్పంచ్ ప్రభాకర్ గ్రామస్తు లు కుమ్మరి రాజేందర్, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు అవసరాలకు తగిన రుణాలు అందించాలి

**మొదటిపేజీ తరువాయి...**
ఫైనాన్సింగ్‌కు సంబంధించిన అన్ని విషయాలను సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో డీసీసీబీ సీఈవో భాస్కర సుబ్రమణ్యం, జనరల్ మేనేజర్ ప్రభాకర్‌రెడ్డి,ఆబార్డు డీడీఎం, రంగారెడ్డి జిల్లా ఎల్డీఎం సుశీల్‌కుమార్, జిల్లా వ్యవసాయాధికారి ఉష, హార్టికల్చర్ అధికారి సురేష్, మేడ్చల్, వికారాబాద్ జిల్లాల వ్యవసాయ, ఉద్యానశాఖ, పశుసంవర్ధక శాఖల అధికారులు పాల్గొన్నారు.

**మొబైల్ యాప్‌పై అవగాహన**
జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్‌లో కొత్త యూరియాపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మొబైల్ యాప్ పనితీరుపై వ్యవసాయాధికారి వెంకటేష్ అవగాహన కల్పించారు. గత సీజన్‌లో యూరియా పంపిణీ సందర్భంగా ఎదురైన అనుభవాలను, సమస్యలను దృష్టిలో ఉంచుకుని అర్హులైన రైతులందరికి భూమి విస్తరణ, పంటల నమూనా ఆధారంగా దశల వారీగా, సజావుగా యూరియా పంపిణీ చేసేందుకు వ్యవసాయశాఖ యూరియా మొబైల్ యాప్‌ను రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యసాయాధికారి ఉష, రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా కోపరేటివ్, మార్క్‌ఫెడ్, ఏఈవోలు, ఏటీఎంలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలనా అధికారులు, వార్డు అధికారులు, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నైనోని పల్లి చెంద్రశేకర్ అను నేను జకారం గ్రామ సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం



**జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( డి శం బర్:22):** మండల పరిధిలోని జాకార ము లో నుతనగ్రామ పంచాయతీ సర్పంచ్ గా, వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్ ఆధ్వర్యంలో సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. సర్పంచ్ఎన్. చంద్రశేఖర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పాలించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గ్రామములో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని ఆయన విమర్శించారు. మన స్థానిక ఎమ్మెల్యే శంకరన్న అండదండలతో గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. నన్ను సర్పంచ్ గా అత్యధిక మెజారిటీ తో గెలిపించిన ప్రతిఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు అని ఆయన తెలిపారు. అనంతరం కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ చంద్రశేఖర్ కు రాజకీయ అనుభవం ఉందని ఆయన అన్నారు. సర్పంచ్ గా ఎన్నికైన మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కె. కె. కృష్ణా మాట్లాడుతూ సర్పంచ్ చంద్రశేఖర్ కు షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరన్న అండదండలతో గ్రామాభివృద్ధి చేస్తా రు అని కే కే తెలిపారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గుట్ట రాజు, చందు నాయక్, మాజీ ఎం పి టి సి సత్యనారాయణ రెడ్డి , గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నీటి కాలువలో ఆహార వ్యర్థాల పారబోత

# మైసమ్మగూడలో దుర్గంధం

**మొదటిపేజీ తరువాయి...**
స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేటు హాస్టళ్ల వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పారవేయడం వల్ల పర్యావరణ కాలుష్యం కూడా పెరుగుతోందని వారు పేర్కొన్నారు.

**శానిటరీ విభాగం చర్యలు తీసుకోవాలి:**
ఈ సమస్యపై గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ శానిటరీ విభాగం అధికారులు వెంటనే స్పందించి, బాధ్యులైన హాస్టళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కాలువల శుభ్రత, వ్యర్థాల సక్రమ నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధించాలని కోరుతున్నారు. ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే ఇలాంటి నిర్లక్ష్య చర్యలకు అడ్డుకట్ట వేయకపోతే పరిస్థితి మరింత విషమించే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# విభాగాల మధ్య పరస్పర సమన్వయం ఉన్నప్పుడే మెరుగైన ఫలితాలు..

- సహోద్యోగులందరూ ఒకే కుటుంబంలా కలిసి పనిచేయాలి
- విధి నిర్వహణలో క్రమశిక్షణ, సమన్వయం ముఖ్యం
- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్(డిసెంబర్ 23):** విభాగాల మధ్య పరస్పర సమన్వయం ఉన్నప్పుడే మెరుగైన ఫలితాలు వస్తాయని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో (డిపిఓ) పనిచేస్తున్న వివిధ విభాగాల పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ప్రత్యేకంగా సమావేశమై 'దిశానిర్దేశం' చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని ప్రతి విభాగం పనితీరును, పెండింగ్‌లో ఉన్న దస్త్రాలను (ఫైల్స్) ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బంది విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న సవాళ్లను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి సంబంధించి పలు కీలక సూచనలు మరియు సలహాలు అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... పోలీస్ శాఖలో క్రమశిక్షణ అనేది అత్యంత ప్రధానమని, ప్రతి అధికారి సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. కార్యాలయానికి వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి, వారి సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విభాగాల మధ్య పరస్పర సమన్వయం ఉన్నప్పుడే మెరుగైన ఫలితాలు వస్తాయని, సహోద్యోగులందరూ ఒకే కుటుంబంలా కలిసి పనిచేయాలని



సూచించారు.ముఖ్యంగా, నిరంతరం విధుల్లో ఉండే సిబ్బంది మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండటానికి పనిని ప్రణాళికాబద్ధంగా విభజించుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ, విధుల్లో పారదర్శకతను పెంచాలని పిలుపునిచ్చారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా, ఉత్సాహవంతమైన వాతావరణంలో పనిచేసినప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని ఆమె ఈ సందర్భంగా వివరించారు.అనంతరం ఆమె జిల్లా పోలీస్ కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్ , డిసిఆర్‌బి డిఎస్‌పి జానయ్య , ఏఓ ఖాజా మోహినోద్దీన్ ,ఆర్ఐ దేవిడ్ విజయ్ కుమార్ ,డిపిఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విశిష్ట సేంద్రియ రైతుగా సన్మానం పొందిన టి. సదానంద రెడ్డి...




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23):జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా గాంధీ జ్ఞాన ప్రతిష్ఠాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంస్థల సమన్వయంతో తెలంగాణ రాష్ట్రంలోని నకిరేకల్‌లో మహాత్మా గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు స్వదేశీ మేళా ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ వ్యవసాయ రంగంలో మహాత్మా గాంధీ ఆవలంబించిన స్వదేశీ, సుస్థిర అభివృద్ధి విలువలను విస్తృతంగా ప్రాచుర్యం చేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ సదస్సు ప్రధాన ఉద్దేశం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన సేంద్రియ వ్యవసాయ రైతులు మరియు ప్రకృతి వ్యవసాయ పథంలో ముందంజలో నడుస్తున్న రైతుల సేవలను సత్కరించడం, వారి ఉద్యమానికి సామాజిక గుర్తింపు కల్పించడం. ఈ నేపథ్యంలో, వికారాబాద్ జిల్లాలోని వికారాబాద్ మండలానికి చెందిన మదనపల్లి గ్రామ రైతు తొడిగల సదానంద రెడ్డి ని విశిష్ట సేంద్రియ రైతుగా సన్మానించడం జరిగింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే సహజ విధానాల్లో ఆయన సాధించిన ఫలితాలను సదస్సు వేదికపై ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సన్మాన కార్యక్రమానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ప్రధాన అతిథిగా విచ్చేసి రైతు దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. అలాగే తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ అధ్యక్షులు కోదండ రెడ్డి రైతు సంక్షేమ చర్యలు, సహజ వ్యవసాయం ప్రోత్సాహానికి కమిషన్ తరపున చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఆయా సంస్థల అధ్యక్షులు, ప్రతినిధులు పాల్గొని గాంధీ ఆలోచనల ఆధారంగా గ్రామీణాభివృద్ధి, సహజ వ్యవసాయం మార్గదర్శక సూత్రాలను వివరించారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంస్థ కోఆర్డినేటర్ పడమటి పావని , గ్లోబల్ సంస్థ చైర్మన్ గోన రాజేందర్ రెడ్డి స్వదేశీ ఉత్పత్తుల ప్రదర్శనలు, శాస్త్రీయ చర్చల ద్వారా సుస్థిర వ్యవసాయం అవసరాన్ని నొక్కిచెప్పారు. వివిధ తెలుగు రాష్ట్రాల నుండి విచ్చేసిన సేంద్రియ రైతులు తమ అనుభవాలను పంచుకోవడంతో పాటు, స్థానిక పాఠశాలల నుండి హాజరైన విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. మొత్తం కార్యక్రమం గాంధీ తత్వసారం అయిన స్వదేశీ ప్రయోజనం, గ్రామ స్వావలంబన, రైతు గౌరవం అనే లక్ష్యాలకు అంకితమై, అతి ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

▶▶ అర్హులందరికీ పక్కా భరోసా ▶▶ మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23): అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి లబ్ధిదారులకు అందజేస్తామని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్ స్పష్టం చేశారు. మూడు చింతలపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని పోతారం గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి మంగళవారం నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సిములు యాదవ్ మాట్లాడుతూ... మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, సన్న బియ్యం, రేషన్ కార్డులతో పాటు ఆరు గ్యారెంటీలను దశలవారీగా ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా పోతారం గ్రామంలో నిర్మిస్తున్న సాదపద్మ, మోర జ్యోతి, కుమ్మరి వీరమణి ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి పనుల పురోగతిపై అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు అఖిలేష్ రెడ్డి, వెంకటేష్, నాయకులు బండి



జగన్నాథం, జెర్రి పోతుల నర్సిములు, తూము వేణుగోపాల్, ర్యాకల రాజేంద్ర ప్రసాద్ గౌడ్, గుర్రం బస్వా రెడ్డి, ర్యాకల శ్రీకాంత్ గౌడ్, ఎండీ జహంగీర్, పోతారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, హరిమోహన్ రెడ్డి, మధు, మహేష్, ముత్యాలుతో పాటు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి : ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

▶▶ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్పంచ్ ▶▶ దరక్షన్ తమన్న అజీమ్ పటేల్



పూడూర్, మేజర్ న్యూస్, (డిసెంబర్ 23):గ్రామాల అభివృద్ధి,ప్రజా సంక్షేమ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.మండల పరిధిలోని మన్నెగూడ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ దరక్షన్ తమన్న అజీం పటేల్ ను అభినందించి సన్మానించడం జరిగింది.అనంతరం ఏర్పాటు చేసిన విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు.మన్నెగూడ గ్రామ అభివృద్ధి కొరకు 3.5లక్షల ఎస్డిఎఫ్ నిధులు మంజూరు చేశారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పరిగి నియోజకవర్గం పరిధిలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చేయడానికి కంకణ బద్ధులైనట్లు తెలిపారు. వికారాబాద్ జిల్లా అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలను రోడ్లు తాగునీరు సాగునీరు డ్రైనేజ్ ఫార్మేషన్ రోడ్లు అండర్గ్రౌండ్ డ్రైనేజీ ప్రజలు కోరే సంక్షేమం కొరకు గ్రామాల అభివృద్ధికి చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. అనంతరం నూతనంగా గెలుపొందిన సర్పంచ్ దరక్షన్ తమన్న మాట్లాడుతూ.. వైయస్సార్ కాలనీలో ఫార్మషన్ రోడ్లు వెయ్యనున్నట్లు తెలిపారు. గ్రామాన్ని అంచలంచలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. గ్రామ ప్రజలు అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అజీమ్ పటేల్ పంచాయతీ కార్యదర్శి మాణిక్యం ఉప సర్పంచ్ అనిత లక్ష్మయ్య,వార్డ్ నెంబర్లు అన్వర్,ఉషమ్మ,రాజు,శెట్టి రాజు కుమార్,సల్మాన్,జహీద బేగం,పిర్దోస్,సాయి తేజ, ఆరిపోద్దీన్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నట్టల నివారణకు మాత్రలు తప్పనిసరి....

కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23):నట్టల నివారణ మందులను గొర్రెలు, మేకలకు తప్పనిసరిగా వేయించాలని ముజాహిద్ పూర్ సర్పంచ్ చంద్రభూపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో మేకలు, గొర్రెలకు నట్టల నివారణలో భాగంగా ఇంజెక్షన్ వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భవానీ,ఆర్ వెంకట్, వార్డు సభ్యులు సర్దార్ షర్ఫోద్దీన్, ఎ.రాములు, పశు వైద్య సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



# టీఎస్ యూటీఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక....

★అధ్యక్షులుగా దశరథ్, ప్రధానకార్యదర్శిగా జైపాల్





పరిగి,మేజర్ న్యూస్ (డిసెంబర్ 23):తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ( టి ఎస్ యూ టీ ఎఫ్) పరిగి మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దశరథ్, ఉపాధ్యక్షులుగా బాలక్రిష్ణ, ఇందిరా కుమారి, ప్రధాన కార్యదర్శి గా బండలింటి జైపాల్, కోశాధికారిగా ఎం.డి. యూసుఫ్, తో పాటు మిగతా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# కుల్కచర్లలో ఆశా కార్యకర్తల నిరసన...



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23):ఆశా కార్యకర్తలు గత కొన్ని నెలలుగా తమ పెండింగ్ బిల్లులు, జీతాలు, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత వంటి డిమాండ్లను పరిష్కరించాలని మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ఆశ కార్యకర్తలు మాట్లాడుతూ...లెప్రసీ బిల్లులు, ఎలక్షన్ డ్యూటీ డబ్బులు, పల్స్ పోలి బకాయిలు చెల్లించకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల వేలాది మంది కార్యకర్తలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ డిమాండ్ల సాధన కోసం ప్రభుత్వ వైద్య సేవలను కూడా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు యాదమ్మ, స్వరూప, సునీత, యాదమ్మ, పుష్ప, పద్మ తదితరులు ఉన్నారు.

# అనారోగ్యంతో సీనియర్ నాయకులు మృతి....

★పరామర్శించిన స్పీకర్ ప్రసాద్ కుమార్







కోటపల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23): గత రెండు నెలల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అనారోగ్యంతో మృతి చెందిన రాంపూర్ గ్రామానికి చెందిన డాక జనార్ధన్ రెడ్డి కుటుంబాన్ని మంగళవారం తెలంగాణ రాష్ట్ర సభ పతి గడ్డం ప్రసాద్ కుమార్ పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం కంకణాలపల్లి పంచాయతీ మల్చుట్పల్లి తండా నాయక్ తండ్రి సీతయ్య నాయక్ గత వారం రోజుల కింద మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న స్పీకర్ సీత్యా నాయక్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

★జనార్ధన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మహేందర్ రెడ్డి

డాకా జనార్ధన్ రెడ్డి మృతి విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ ప్రభుత్వ చీఫ్ వీప్ పట్నం మహేందర్ పరామర్శించి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. వెరీ వెనక కోటిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్, పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఉన్నారు.

# రావిర్యాలలో ఘనంగా సర్పంచ్ ధిమా నిలయా అనునేను అని ప్రమాణం

**- ముఖ్యఅతిథిగా విచ్చేసిన మన ఎమ్మెల్యే శంకర్ - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు**



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( డి శం బర్:22): మండల పరిధిలోని రావిర్యాల గ్రామ సర్పంచ్ గా అత్యధిక మెజారిటీ తో గెలిపించిన సర్పంచ్ ధీమా నిలయా మాట్లాడుతూ నన్ను మన ప్రియతమ నాయకుడు శెంకరన్న బల పర్చిన నదుకు గ్రామ పెద్దలు మహిళలు నన్ను ఆదరించి గెలిపించిన ప్రతిఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ నేను గ్రామ పంచాయతీ అభివృద్ధికి ఎన్ని పథకాలు వచ్చిన మొదట నిరుపేద లకు ఎన్ని పథకాలు అమలు చేస్తానని. గ్రామ సర్పంచ్ నిలయ్యకు నేను అన్నివిధాలా అండగా ఉండి గ్రామాభివృద్ధి చేస్తానని హామీ ఎమ్మెల్యే శంకర్ హామీ ఇచ్చారు. వార్డు సభ్యులు కూడా పెద్ద ఎత్తున గెలిచినా వారికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జి. సుధాకర్ రెడ్డి, భాస్కర్, రామకృష్ణ, శ్రీ సేయిలం, ఈశ్వరయ్య, రామయ్య, ఉపసర్పంచ్ జంగయ్య, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగి విజయం సాధించాలి

**– ప్రముఖ సంఘ సేవకుడు పాపిశెట్టి రాము**





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23) ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకోని అంకితభావంతో కృషిచేసి లక్ష్యాన్ని చేదించి విజయం సాధించాలని ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము సూచించారు. మంగళవారం ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీఈసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి సాయి చరణ్ జాతీయ కబడ్డీ ఛాంపియన్షిప్ రాష్ట్ర టీమ్ కు కెప్టెన్ గా వ్యవహరించి పోటీలలో బెస్ట్ రైడర్ అవార్డు అందుకున్నాడు. అవార్డు అందుకున్న ఆయనను సంఘ సేవకుడు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు పాపిశెట్టి రాము మంగళవారం సన్మానించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని సాధించి తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆమనగల్లు కళాశాల విద్యార్థి జాతీయ కబడ్డీ పోటీలలో పాల్గొనడం మన ప్రాంతానికి గర్వకారణమని ఆయన భవిష్యత్తులో మరిన్ని పోటీలలో పాల్గొని మంచి పేరు తీసుకురావాలని సూచించారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాధవరావు లెక్చరర్లు జైపాల్ పర్వతాలు నాగమణి విష్ణు రవి లక్ష్మన్న అలివేలు చంద్రశేఖర్ లైబ్రేరియన్ చైతన్య నాన్న టీచింగ్ స్టాఫ్ విజయ రాజు వేణుగోపాల్ సుశీల నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23): కాంగ్రెస్ ప్రభుత్వం ఆగడాలను అరికట్టడాలని పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి రాష్ట్ర యువ నాయకులు కార్తీక్‌రెడ్డి సూచన మేరకు మాజీ కౌన్సిలర్ నవీన్‌కుమార్, మణికొండ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ ఆద్వర్యంలో అల్కాపూర్ టౌన్షిప్‌కు చెందిన ఐటి నిపుణులు, మరియు మార్నింగ్ రాగా అపార్ట్‌మెంట్స్ సంక్షేమ సంఘం ప్రతినిధులు వెంకట్ చెక్కిలం మరియు నాగరాజు బిఆర్ఎస్ పార్టీ పట్ల ఆకర్షితులై మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే హరీష్ రావు చేతుల మీదుగా బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ బిఆర్ ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, యువత, మహిళలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లగూడ పాలకవర్గానికి సన్మానం

**–గొల్లగూడ గ్రామాభివృద్ధికి కృషి –ఉపసర్పంచ్ రాజేందర్‌గౌడ్**





చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 23) : గొల్లగూడ గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రమణ స్వీకారం సందర్భంగా గొల్లగూడలోని సాందీప అచల రుషీ పరిపూర్ణ గురుమందిరాన్ని పాలకవర్గం సభ్యులు దర్శించుకున్నారు. మందిరం వ్యవస్థాపకులు నాగుల వెంకటేశం, నాగుల శంకరగురుప్రసాద్‌లు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చెవుల నిర్మలనర్సింలు, ఉపసర్పంచ్ ఇంజామూరి రాజేందర్‌గౌడ్, వార్డు సభ్యులను సన్మానించారు. ఈసందర్భంగా ఉపసర్పంచ్ ఇంజామూరి రాజేందర్‌గౌడ్ మాట్లాడుతూ.... చిన్న వయస్సులో గొల్లగూడ గ్రామస్తులు తనకు ఉపసర్పంచ్‌గా అవకాశం ఇచ్చారని, గ్రామస్తుల నమ్మకాన్ని వమ్మూ చేయకుండా గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. గ్రామంలో యువదళం పేరుతో యువతను ఒక్కతాటిపైకి తీసుకురావడం జరిగిందన్నారు. యువతను ప్రోత్సహించేందుకు తాను ఎల్లప్పుడు ముందుంటానని తెలిపారు. గ్రామ సర్పంచ్ సహకారంతో గ్రామాభివృద్ధికి పాటుపడుతానన్నారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు చెవుల గుజులయ్య, శ్రీశైలం, కుమార్, మల్లేష్, మనోహర్‌గౌడ్, శంకరయ్య, డి.మల్లేష్, నాయకులు ఆంజనేయులుగౌడ్, నాగుల రవీందర్ తదితరులు ఉన్నారు.

## జాతీయ కరాటే పోటీలలో సత్తా చాటిన కేజీబీవీ విద్యార్థినీలు




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23) జాతీయ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో పట్టణంలోని కస్తూరిబా బాలికల విద్యార్థినీ లు సత్తా చాటారు. హైదరాబాద్ మౌలాలి లో నిర్వహించిన పోటీలలో పాల్గొన్న విద్యార్థినిలు అత్యంత ప్రతిభ కనబరిచి 18 గోల్డ్, రెండు సిల్వర్ మెడల్స్ అందుకున్నారు. పోటీలలో పాల్గొనేందుకు వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన విద్యార్థినీ లతో కలిసి పోటీల్లో పాల్గొన్న వారు మోడల్స్ సాధించడం పాఠశాలకు గర్వకారణమని ప్రిన్సిపల్ పద్మ జ్యోతి చెప్పారు. మోడల్స్ సాధించిన విద్యార్థినీ లను మంగళవారం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, సోను కరాటే మాస్టర్ సోను అభినందించారు.

# బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

- బీజేపీ గ్రామశాఖ అద్యక్షుడు బత్తుల రామకృష్ణ రెడ్డి
- ఉపసర్పంచ్ దుర్గ ప్రసాద్‌కు శుభాకాంక్షలు : రామకృష్ణ రెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23) : బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని బీజేపీ నోముల గ్రామశాఖ అద్యక్షుడు బత్తుల రామకృష్ణ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నోముల గ్రామంలో నూతనంగా ఉపసర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన దండేట్కర్ దుర్గప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన, 15 వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా రహదారులు నిర్మిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లుగా గ్రామ పంచాయతీలకు ఎలాంటి నిధులు విడుదల చేయలేదన్నారు.

## మాడ్గులలో మూడవరోజుకు చేరిన ఐక్యతా కంటివైద్య శిబిరం



మాడ్గుల, మేజర్ న్యూస్(డిసెంబర్ 23): మాడ్గుల మండల కేంద్రంలోని వాసవీ ఫంక్షన్ హాల్లో ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చెన్నై శంకరా నేత్రాలయ వారిచే ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్యశిబిరం మూడవరోజుకు చేరింది. ఈ సందర్భంగా శిబిరాన్ని వివిధ గ్రామాలకు చెందిన 700 మందికి పైగా సందర్శించగా 464 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి 280 మందికి ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేశారు. అదేవిధంగా కంటి శుక్లాల సమస్యతో ఇబ్బందిపడుతున్న 20మందిని శుక్లాల తొలగింపు ఆపరేషన్లకు ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ మాడుగుల ఇంచార్జ్ సూధిని జైపాల్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, యాదయ్య, శ్రీపతి, శేఖర్, శ్రీను, నాగిళ్ళ శివ, ఎరుకలి శివ తదితరులు పాల్గొన్నారు.



## హరీష్‌రావును కలిసిన పలువురు బిఆర్ఎస్ నాయకులు



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23): మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ , యువజన విభాగం అధ్యక్షులు సంగం శ్రీకాంత్ ఆధ్వర్యంలో నాయకులు భానుచందర్, శ్రీనివాస్, మహేష్‌యాదవ్, తిరుపతి, ప్రశాంతి తదితరులు కలిసి మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం బిఆర్ఎస్ మద్దతుదారు నాయకులు హుస్సేన్ దేవరకద్ర నియోజక వర్గంలో ముత్యాల పల్లి గ్రామ 4వార్డు సభ్యులుగా గెలుపోంది ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా అతన్ని శాలువాతో సన్మానించడం జరిగింది.

## కిస్మత్పూర్ నారాయణ సి బి ఎస్ సి హై స్కూల్ లో ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం







గండిపేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 23) కిస్మత్పూర్ లోని నారాయణ సి బి ఎస్ సి పాఠశాలలో సోమవారం జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. గణితశాస్త్ర దినోత్సవ సందర్భంగా భారతదేశ గొప్ప గణిత శాస్త్రవేత్త శ్రీనివాస్ రామానుజన్ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె. సురేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గణిత శాస్త్రం మన దైవదిన జీవితంలో ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తుందని వ్యాఖ్యానించారు. విద్యార్థులు తార్కికంగా ఆలోచిస్తే విశ్లేషణాత్మకమైన దృక్పథాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. గణిత శాస్త్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు మ్యాథమెటిక్స్ లో గెలుపొందిన వారికి మెడల్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాలల ఏజీఎం. శ్రీనివాస్ రెడ్డి ఉప ప్రధానోపాధ్యాయులు రమ్య, అకాడమిక్ డిన్ తులసి, ఏవో మనోజ్ కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పాలనలో ఉన్న కాంగ్రెస్‌ను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం

▶▶ ప్రజా పాలన ఫలాలు ప్రతి ఇంటికీ చేరాలి ▶▶ డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



శామిర్ పేట మేజర్ న్యూస్ (డిసెంబర్,23): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో ఉన్న నేపథ్యంలో, ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో మరింత సమర్థంగా అమలయ్యేలా పార్టీని బలోపేతం చేసే ఉద్దేశంతో అలియాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కమిటీతో పాటు పార్టీ అనుబంధ విభాగాల కమిటీలను ఆమోదిస్తూ మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ,... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రూలింగ్ గవర్నమెంట్‌గా ప్రజా పాలన అందిస్తోందని, ముఖ్యమంత్రి నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా పార్టీ నాయకులు ప్రజలతో నిత్య సంబంధం కొనసాగించాలని సూచించారు. పార్టీకి?ప్రభుత్వానికి మధ్య వారధిగా మున్సిపల్ స్థాయి కమిటీలు పనిచేయాలని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగాలని స్పష్టం చేశారు.అలియాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా మజీద్‌పూర్‌కు చెందిన తుంకి రమేష్‌ను నియమించినట్లు తెలిపారు. మున్సిపల్ ఉపాధ్యక్షులుగా మురహరిపల్లికి చెందిన భూమి రెడ్డి నవీన్ రెడ్డి, అలియాబాద్‌కు చెందిన ముద్దం సుధాకర్ రెడ్డి, లల్గడి మాలక్‌పేట్‌కు చెందిన సిరిసదుల శంకర్, చట్లపల్లి నర్సింగరావు పటేల్, యాడరానికి చెందిన కొమ్ము వినోద్‌లను ఆమోదించారు. మున్సిపల్ ప్రధాన కార్యదర్శులుగా అలియాబాద్‌కు చెందిన కంఠం క్రిష్ణా రెడ్డి, యాడరానికి చెందిన యంజల శశిధర్ రెడ్డి, లల్గడి మాలక్‌పేట్‌కు చెందిన చిలుగురి మల్లేష్‌లను నియమించారు. మున్సిపల్ సెక్రటరీలుగా లల్గడి మాలక్‌పేట్‌కు చెందిన నేమురి అర్జున్ గౌడ్, అలియాబాద్‌కు చెందిన ముధాపురం క్రిష్ణ గౌడ్, తుమ్మ యాదగిరి, ముద్దం కిట్టు కుమార్ రెడ్డి, తుర్కపల్లికి చెందిన ఉప్పల చంద్రారెడ్డి, మజీద్‌పూర్‌కు చెందిన కుడుముల వెంకటేష్, అబ్బగొని వినోద్, యాడరానికి చెందిన మునిగొండ నవీన్‌లను ఎంపిక చేశారు.అలియాబాద్‌కు చెందిన దొండ మనోహర్ ముదిరాజ్‌ను మున్సిపల్ కోశాధికారిగా నియమించగా, అధికార ప్రతినిధులుగా అలియాబాద్‌కు చెందిన మేడి మల్లేష్, ముద్దం ధర్మా రెడ్డి వ్యవహరించనున్నారు.అనుబంధ సంఘాల అధ్యక్షులుగా మజీద్‌పూర్‌కు చెందిన గిర్మాపూర్ నర్సింగరావు గౌడ్ (బీసీ సెల్), తుర్కపల్లికి చెందిన ఉరాడి వెంకటేష్ (ఎస్సీ సెల్), అలియాబాద్‌కు చెందిన ముద్దం సంజీవ రెడ్డి (కిసాన్ సెల్), లల్గడి మాలక్‌పేట్‌కు చెందిన సయ్యద్ ఇనాయత్ (మైనారిటీ సెల్), తుర్కపల్లి తండాకు చెందిన అప్పవత్ రమేష్ నాయక్ (ఎస్టీ సెల్), అలియాబాద్‌కు చెందిన సంగమైన కుమార్ యాదవ్ (సేవాదళ్), మజీద్‌పూర్‌కు చెందిన సరసం జైపాల్ రెడ్డి (లీగల్ సెల్ ? న్యాయవాది), అలియాబాద్‌కు చెందిన జమాల్‌పూర్ బన్సీలాల్ (ఐఎన్‌టీయూసీ ? బీసీ)లను నియమించినట్లు ప్రకటించారు. పాలనలో ఉన్న పార్టీగా కాంగ్రెస్‌పై ప్రజల ఆశలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని నిలబెట్టుకోవాలంటే ప్రతి వార్డు, ప్రతి గ్రామంలో ప్రజా సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు సూచించారు. నూతనంగా ఏర్పాటైన అలియాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కమిటీలు ప్రజా పాలనను ప్రజల దాకా తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తాయని, కాంగ్రెస్ పార్టీపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తాయని డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## ప్రమాదవశాత్తు చిన్నారి దుర్మరణం..:ఎస్సై భరత్ రెడ్డి



పూడూర్, మేజర్ న్యూస్,డిసెంబర్ (23): వికారాబాద్ జిల్లా పూడూర్ మండల పరిధిలోని రాకంచెర్ల గ్రామంలో ప్రమాదవశాత్తు ఓ చిన్నారి మృతి చెందినట్లు స్థానిక ఎస్సై భరత్ రెడ్డి తెలిపారు.సోమవారం మండల పరిధిలోని రాకంచెర్ల గ్రామానికి చెందిన కురువ సౌజన్య (7)అనే అమ్మాయి ఆడుకుంటుండగా గుర్తుతెలియని తార్ కారు అతివేగం తో అమ్మాయి పైకి దూసుకు రావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.బాలికను పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుపోయిన ఫలితం లేదు.నిర్లక్ష్యంగా, అతివేగంతో వాహనం నడిపిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.చిన్నారి మృతితో గ్రామంలో విషాదఛాయలు అమలుకున్నాయి.తండ్రి నర్సింలు ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## సొంత నిధులతో తాగునీటి బోరు మోటార్ బిగింపు



కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 23): కొడంగల్ మండల పరిధిలోని సంగాయిపల్లి గ్రామంలో నూతన సర్పంచ్ రిటైర్డ్ హెచ్ఎం హన్మయ్య తాగునీటి సమస్యను పరిష్క రించారు. సర్పంచ్‌గా ప్రమాణస్వీకారం చేసిన రోజునే సొంత నిధులు రూ.65వేలతో గ్రామంలోని పాఠశాల ముందు గల బోరులో నూతన మోటార్‌ను బిగింప చేశారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. రిటైర్డ్ హెచ్ఎం హన్మయ్య గతంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయం, తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి ప్రజల మన్ననలు పొందారు. సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంజి, పంచాయతీ కార్యదర్శి వసీమ్, మాజీ సర్పంచ్ భీమయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మాతృ మరణాల నివారణకు కఠిన పర్యవేక్షణ...

▶▶ హై రిస్క్ గర్భధారణలపై ప్రత్యేక దృష్టి అవసరం ▶▶ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. సీ. ఉమా గౌరి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23): మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో మంగళవారం రోజు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి డా. సీ. ఉమా గౌరి ఆధ్వర్యంలో జిల్లాలో ఇటీవల నమోదైన మూడు (3) మాతృ మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.మాతృ మరణాలకు గల కారణాలపై సమగ్రంగా విశ్లేషణ జరిపి, సంబంధిత గాజులరామారం అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ), నారపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సీ), చర్లపల్లి అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మెడికల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బందితో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. సీ. ఉమా గౌరి మాట్లాడుతూ,.. గర్భిణీ ల ఆరోగ్య సంరక్షణలో ఏమాత్రం నిర్లక్ష్యం తగదని స్పష్టం చేశారు. గర్భం నమోదు దశ నుంచే ప్రతి గర్భిణిని క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ, హై రిస్క్ గర్భధారణ కేసులను ముందుగానే గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. రక్తహీనత, రక్తపోటు, షుగర్ వంటి సమస్యలున్న గర్భిణీలకు సమయానికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్స అందించడం తప్పనిసరి అని తెలిపారు.ప్రసవానికి ముందే స్పష్టమైన బర్త్ ప్లాన్ రూపొందించి, అవసరమైతే సమీపంలోని మెరుగైన వైద్య సదుపాయాలున్న ఆసుపత్రులకు తక్షణమే రిఫర్ చేయాలని ఆదేశించారు. ఆశా కార్యకర్తల నుంచి మెడికల్ ఆఫీసర్ల వరకు అందరూ సమన్వయంతో బాధ్యతగా పనిచేస్తేనే మాతృ మరణాలను పూర్తిగా నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించిన వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో గైనకాలజిస్ట్ డా. మాధవిలత (గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, మల్కాజ్‌గిరి), ప్రోగ్రాం అధికారులు డా. గీత (మాత?శిశు సంరక్షణ), డా. సత్యవతి, డా. లావణ్య, డా. కౌశిక్, వసంత ? డిప్యూటీ డెమో, సునంద ? సెక్షన్ ఇంచార్జి, సంబంధిత కేసులకు చెందిన డాక్టర్లు, సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.మాతృ శిశు ఆరోగ్యంపై ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేసి, మాతృ మరణాల రహిత జిల్లాగా మేడ్చల్ జిల్లాను తీర్చిదిద్దడమే లక్ష్యంగా వైద్య ఆరోగ్య శాఖ కట్టుబడి ఉందని అధికారులు స్పష్టం చేశారు.

## నర్సాపూర్ సర్పంచ్‌గా అంజిలయ్య ప్రమాణస్వీకారం



కొడంగల్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 23): కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని నర్సాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా అంజిలప్ప ప్రమాణస్వీకారం చేశారు. సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# వేడుకలు సిబ్బందిలో పని ఒత్తిడిని తగ్గించి, ఐక్యతను పెంపొందిస్తాయి..




▶▶ మతసామరస్యంతోనే సమాజ ప్రగతి ▶▶ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

▶▶ ఎస్పీ ఆఫీసులో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(డిసెంబర్ 23):వేడుకలు సిబ్బందిలో పని ఒత్తిడిని తగ్గించి, ఐక్యతను పెంపొందిస్తాయని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం క్రిస్మస్ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు క్రైస్తవ మత పెద్దలతో కలిసి ఎస్పీ క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ..., ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఈ పండుగ ప్రేమకు, శాంతికి మరియు కరుణకు చిహ్నమని కొనియాడారు.అన్ని మతాలు సమాజంలో సోదరభావాన్ని, ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. పోలీస్ శాఖ అనేది ఒక కుటుంబం వంటిదని, అన్ని మతాల పండుగలను సమానంగా గౌరవిస్తూ ఇలాంటి వేడుకలు జరుపుకోవడం వల్ల సిబ్బందిలో పని ఒత్తిడి తగ్గి, మానసిక ఉల్లాసం మరియు ఐక్యత పెరుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు.జిల్లా ప్రజలందరూ మతసామరస్యాన్ని పాటిస్తూ పండుగలను ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలలో పాస్టర్లు రెవెరెండ్ పవన్ , జాన్‌లు పాల్గొని జిల్లా పోలీసుల సంక్షేమం కోసం, శాంతి కోసం ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, డిటిసి డిఎస్‌పి శ్రీనివాసులు,డిటిసి డిఎస్‌పి జానయ్య, వికారాబాద్ డిఎస్‌పి శ్రీనివాస్ రెడ్డి, ఏఓ ఖజామోహినోద్దీన్, సీఐలు, ఆర్.ఐలు మరియు పోలీస్ కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి - నాగర్ కుంట సర్పంచ్ పాలమాకుల మల్లయ్య

షాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23)నాగర్ కుంట గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు సర్పంచ్ పాలమాకుల మల్లయ్య అన్నారు. మంగళవారం నాగర్ కుంట గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన దైవలగూడ, లో ఎన్నికల్లో గ్రామపంచాయతీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రెండు బోర్లు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ పంచాయతీలో నీటి సమస్య పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో మౌలిక వసతులు కల్పించేందుకు దశలవారీగా అభివృద్ధి పనులు చేస్తామని వివరించారు. ప్రజలకు ఏ సమస్యలు ఉన్న నేరుగా తెలుపాలని చెప్పారు. గ్రామంలో ప్రధాన సమస్యలను గుర్తించి త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుగ్గరాములు, గ్రామస్తులు పలమాకుల మాసయ్య, వెంకటయ్య గౌడ్, శ్రీకాంత్, కడమంచి జంగయ్య, అశోక్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ సర్పంచ్‌లను సత్కరించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి

**నాగిల్ల సర్పంచ్ పాలకూర్ల సంతోషరాజుగౌడ్, నల్లజెర్వు సర్పంచ్ కట్ట జయమ్మ యాదయ్యలను సత్కరించి శుభాకాంక్షలు**



మాడ్గుల, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 23): మాడ్గుల మండలం నాగిల్ల, నల్లజెర్వు గ్రామపంచాయతిల నూతన సర్పంచ్ లు పాలకూర్ల సంతోషరాజుగౌడ్, కట్ట జయమ్మయాదయ్య, ఉపసర్పంచ్, వార్డుసభ్యులను మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఇటివల నిర్వహించిన ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులుగా బరిలో నిల్చి గెలుపొంది బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మర్యాద పూర్వకంగా తనను కలిసిన ఆయా గ్రామాల సర్పంచ్ లు, పాలకవర్గసభ్యులను గోలి శ్రీనివాస్ రెడ్డి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి



అభినందించారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారంలో ఎలాంటి అలసత్వానికి తావులేకుండ పాలకవర్గసభ్యులు, ప్రజల భాగస్వామ్యంతో సమిష్టి కృషి చేయాలని వారికి సూచించారు. సంతోషరాజు గౌడ్ ను సత్కరించిన సమయంలో బిఆర్ఎస్ నాగిల్ల గ్రామ కమిటి అధ్యక్షులు సురమల్ల చెన్నయ్య, బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు మహేష్ తదితరులు ఉన్నారు. అదే విధంగా నల్లజెర్వు సర్పంచ్ జయమ్మయాదయ్య ,ఉప సర్పంచ్ లలిత మల్లయ్య, వార్డు సభ్యులు సురేష్,పద్మమ్మ పోతురాజు, రామాంజనేయులు,సువర్ణ అంజయ్య తదితరులను బిఆర్ఎస్ సీనియర్ నేత కృష్ణారెడ్డి తో కలిసి ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## కిష్టారెడ్డి కాలనీలో పివిసి ప్రింటింగ్ ఫర్మ్‌ను తొలగించాలి



గండిపేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 23) బండ్లగూడ జాగిర్ సర్కిల్ పరిధిలోని కిష్ట రెడ్డి కాలనీలో అక్రమంగా నిర్వహిస్తున్న (ఎం ఓ ఎం )పి వి సి ప్రింటింగ్ ఫర్మ్ ను వెంటనే తొలగించాలని మంగళవారం డిసి.శరత్ చంద్ర ను కలిసి వినతి పత్రాన్ని అందజేసిన ఆల్ కాలనీస్ ఫెడరేషన్ సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కిష్టారెడ్డి కాలనీ లో పి వి సి ప్రింటింగ్ ప్రెస్ కారణంగా తమ కాలనీలో విషపూరితమైన వాసనలు వెదజల్లుతున్నాయని మండిపడ్డారు. ఈ ఫర్మ్ నుండి విడుదలవుతున్న రసాయనాల వలన పిల్లలు పెద్దల కు పలు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. పివిసి ప్రింటింగ్ ప్రక్రియలో విడుదలవుతున్న వినైల్ క్లోరైడ్, డయాక్సిన్స్ రసాయనాల వల్ల శ్వాసకోశ అలర్జీలు వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. జనావాసాల మధ్యల ప్రజలకు హాని కలిగే ఇలాంటి పరిశ్రమలు ఏర్పాటు చేయడం చట్ట వీరిద్ధరమైన చర్యలు అని పేర్కొన్నారు. ఈ పరిశ్రమ ఏర్పాటు చేసే సమయంలోనే అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన వాళ్లు పట్టించుకోకపోవడంతో తామంతా ఇబ్బందుల గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పీవిసి ప్రింటింగ్ ఫర్మ్ ను తొలగించాలని లేని యెడల కాలనీవాసుల అందరం కలిసి ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆల్ కాలనీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు వినయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్ బాబు, విజయ చారి, కిష్టారెడ్డి కాలనీ అధ్యక్షుడు మురళీధర్, శాంతి స్టేట్ అధ్యక్షుడు రామన్న, వినాయక్ నగర్ అధ్యక్షుడు లక్ష్మణ్, శ్రీనివాస్, శేఖర్, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు విలువ ప్రతి విద్యార్థి తెలుసుకోవాలి

**- రైతన్న లేనిది రాజ్యము లేదు - ప్రధానోపాధ్యాయురాలు జయంతి**



కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23): రైతు లేనిదే రాజ్యం లేదు రైతన్న కష్టం ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని ప్రధానోపాధ్యాయులు జయంతి సూచించారు. విద్యార్థులకు ఉద్యోగికి సెలవొచ్చినా, కంపెనీకి తాళం పడినా, ప్రభుత్వాలే స్తంభించిన ప్రపంచాన్ని నడిపించేందుకు పరితపించే వాడే రైతన్నా జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ పిలుపుమేరకు యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాంలో భాగంగా స్కూల్ ఎర్త్ క్లబ్ ఆధ్వర్యంలోని మంగళవారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం లోని జిల్లా పరిషత్ పాఠశాల పులిమామిడిలో ఇంచార్జీ ప్రధానోపాధ్యాయురాలు జయంతి అధ్యక్షతన రైతు దినోత్సవం వైభవంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పచ్చని పొలాల బాట పట్టి సేద్యం చేస్తున్న అండాలు,సురేష్ రైతన్నలను తమ పాఠశాలకు ఆహ్వానించి. వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం మెంటర్ టీచర్ స్టాన్లీ మాట్లాడుతూ... రైతు యొక్క కష్టం, శ్రమ, విలువ పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు తెలుసుకోవాలని, ప్రతి ఒక్కరూ రైతన్నలను గౌరవించాలని, ప్రభుత్వాలు రైతులకు అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ ఎర్త్ లీడర్స్ ఉమా దేవి,వైష్ణవి,నిహారిక,జష్మితా, అంకిత్,చరణ్,విఘ్నేష్, వికాస్ మరియు విద్యార్థులు,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి పాదయాత్ర చేపట్టిన చేవెళ్ల వాస్తవ్యులు




చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 23) : ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని చేవెళ్ల వాస్తవ్యులు కనకమామిడి తిరుపతిరెడ్డి, ఎన్ను శివశంకర్‌రెడ్డి, బర్ల కిష్టయ్య, పైండ్ల వెంకట్‌రెడ్డి, పాటి విక్రమ్‌రెడ్డి, పూలపల్లి సంజీవరెడ్డి, మున్నూర్‌కాపు దామోదర్, ఎం. బోజిరెడ్డి, మర్పల్లి సాయికుమార్‌రెడ్డి, మల్లెల శ్రీకాంత్‌రెడ్డి, మల్గారి ప్రతాప్‌రెడ్డి, నామ అరుణ్‌కుమార్, మల్లనోళ్ల ప్రవీణ్‌రెడ్డి, మల్గారి రాజశేఖర్‌రెడ్డిలు తిరుపతి పాదయాత్ర చేపట్టారు. మంగళవారం వారిని షాబాద్ మండలంలోని కుర్వగూడ సమీపంలో పొట్ట దయాకర్, ఉషగోని అనిల్‌కుమార్‌యాదవ్, కాసుల పవన్‌గౌడ్, నవీన్‌గౌడ్, పీసరి రఘువర్ధన్‌రెడ్డిలు సంఘీభావం తెలిపారు. లోకకళ్యాణం కోసం చేపట్టిన పాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసి వెంకటేశ్వరుడిని దర్శించుకోవాలని వేడుకున్నారు.

# దేశానికి రైతే వెన్నెముక

**–రైతు లేకుంటే తిండి లేదు –ప్రిన్సిపల్ రెహానా**




చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 23) : రైతు లేకుంటే తిండి లేదని, దేశానికి రైతే వెన్నెముక అని సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ రెహానా అన్నారు. మంగళవారం స్కూల్‌లో రైతు దినోత్సవం నిర్వహించి రైతుల పట్ల అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... రైతు లేకుంటే దేశానికి తిండి లేదని, రైతు లేకపోతే దేశానికి భవిష్యత్తు లేదన్నారు. రాత్రి,పగలు అంటూ తేడా లేకుండా అవిశ్రాతంగా కష్టపడి పనిచేస్తారని, రైతు కష్టపడితేనే అందరూ ఆనందంగా ఉంటారన్నారు. సుస్థిర భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు రైతులకు విలువ ఇవ్వాలని, వ్యవసాయాన్ని రక్షించాలని సూచించారు. దేశానికి వెన్నెముకైన రైతులను ప్రతి ఒక్కరు గౌరవించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు రైతులు పడే కష్టాలు, ఇబ్బందులను ఆటపాటల రూపంలో వివరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా

**మంచాల సర్పంచ్ మానస వినయ్**



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23) : గ్రామాభివృద్ధే లక్ష్యంగా , పార్టీలకు అతీతంగా పనిచేస్తానని మంచాల సర్పంచ్ మానస వినయ్ తెలిపారు. నూతన సర్పంచ్‌గా సోమవారం బాధ్యతలు చేపట్టిన మానస వినయ్ మంగళవారం ఆమె సూర్య మేజర్‌తో న్యూస్‌తో మాట్లాడుతూ.... గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం నిరంతరం కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీలకు అతీతంగా పనిచేస్తానని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాలకవర్గంతో పాటు ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలని ఆమె కోరారు. ఒక మహిళగా పోటీ చేసిన తనను గ్రామ ప్రజలందరూ ఆదరించి , తనపై నమ్మకంతో సర్పంచ్‌గా గెలిపించినందుకు మానస వినయ్ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ఇరుకుంట తండా గ్రామ సర్పంచ్‌గా పాత్లోత్ లక్ష్మణ్ నాయక్ ప్రమాణ స్వీకారం



శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 23) శంకర్పల్లి మండలంలోని ఇరుకుంట తండా గ్రామ నూతన సర్పంచ్ గా పాత్లోత్ లక్ష్మణ్ నాయక్ ప్రమాణస్వీకారం చేశారు. ఆయనతోపాటు ఉపసర్పంచ్, వార్డు సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు భారీ మెజార్టీతో నూతన

**సేవాలాల్ మహారాజ్ విగ్రహం ఆవిష్కరణ**

సర్పంచ్ గా అవకాశం కల్పించినందుకు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి, తనకు అవకాశం కల్పించినందుకు గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికి వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య,





కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిన్న శ్రీశైలం యాదవ్ తో కలిసి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు నూతనంగా సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన లక్ష్మణ్ నాయక్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కరాటే విద్యతో వ్యక్తిత్వ వికాసం...

## ▶▶ స్వీయరక్షణకు, క్రమశిక్షణకు కరాటే అవసరం ▶▶ షిహన్ రాపోలు సుదర్శన్



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23) : విద్యార్థుల్లో స్వీయరక్షణ సామర్థ్యాలు, శారీరక దారుఢ్యం, మానసిక స్థైర్యం, క్రమశిక్షణ, వినయం వంటి విలువలను పెంపొందించడంలో కరాటే కీలకంగా నిలుస్తుందని జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ చీఫ్ జడ్జి, ఛీఫ్ ఇన్స్ట్రక్టర్, వైస్ ఛైర్మన్ షిహన్ రాపోలు సుదర్శన్ తెలిపారు. పోచారం సర్కిల్ పరిధిలోని అన్నోజిగూడ ఎమరాల్డ్ హైట్స్‌లో ఆదివారం నిర్వహించిన ఇంటర్ స్కూల్స్ కరాటే ఛాంపియన్షిప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ బోర్డు ఆఫ్ డైరెక్టర్ గుగులోత్ గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో అండర్?8 నుంచి అండర్?18 వరకు వివిధ కేటగిరీల్లో జిల్లా వ్యాప్తంగా 25 పాఠశాలల నుంచి 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కటా, కుమితే విభాగాల్లో ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. బాలుర బ్లాక్ బెల్ట్ విభాగంలో గుగులోత్ నరసింహ, బాలికల విభాగంలో నక్క సుజనా ప్రియ విజేతలుగా నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పిల్లల్లో ధైర్యసాహసాలు, రక్షణ సామర్థ్యాలు పెంపొందించేందుకు తల్లిదండ్రులు కరాటే విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ ఛాంపియన్షిప్‌లో రోటర్‌డ్యామ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు 20 గోల్డ్, 20 సిల్వర్, 20 బ్రాంజ్ మెడల్స్ సాధించి మొత్తం విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా బోర్డు సభ్యుడు, వైస్ ప్రెసిడెంట్ ఆర్.సంతోష్ కుమార్, ఇన్స్ట్రక్టర్లు పి. శ్రీనివాస్, ఎస్.నాగరాజు, ఆర్.కోమల్, యం.సాయి కిరణ్, ఎస్.సాయి కిరణ్, జి. అక్షయ్ కుమార్, అవినాష్ యాదవ్, అజిత్ తదితరులు పాల్గొన్నారు.





# కరాటే, కుంగ్‌ఫూ పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ

## విద్యార్థినులను అభినందించిన జిల్లా ఎస్పీ, అదనపు కలెక్టర్






కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 23): రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని ఎంఎస్ గార్డెన్‌లో మంగళవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే, కుంగ్ ఫూ పోటీల్లో కొడంగల్ కస్తూర్బాగాంధీ పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చాటారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తదితరులు అభినందించినట్లు కరాటే మాస్టర్ కరీం తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో అండర్-14 విభాగంలో జ్యోతి, నవ్యశ్రీ, అండర్-17 విభాగంలో రాధిక, నికిత బంగారు పతకాలు సాధించారు. అదే విధంగా కటాస్ విభాగంలో శివలీలా ద్వితీయ స్థానం సాధించడంతో ప్రశంసా పత్రం, మెడల్స్ సాధించినట్లు కరాటే మాస్టర్ కరీం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులను పాఠశాల ఎస్ఓ స్రవంతి, ఉపాధ్యాయులు అభినందించారు.

# మాజీ ఎంపీపీ బండారి దాసు గౌడ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి





ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(డిసెంబర్, 23): ఉమ్మడి ఘట్‌కేసర్ మండలం మాజీ ఎంపీపీ బండారి దాసు గౌడ్ ను మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మంగళవారం పరామర్శించారు. ఇటీవల ఓ ఆస్పత్రిలో కాలికి శస్త్ర చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న దాసు గౌడ్ ను ఘట్‌కేసర్ లోని ఆయన నివాసానికి స్థానిక బిఆర్ఎస్ నాయకులతో వెళ్లి పరామర్శించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మందా సంజీవరెడ్డి, సహకార బ్యాంకు మాజీ చైర్మన్ లు సారా శ్రీనివాస్ గౌడ్, డొంకెని బిక్షపతి గౌడ్, మాజీ కౌన్సిలర్ బండారి ఆంజనేయులు గౌడ్, మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, నాయకులు కొత్త రవి గౌడ్, కొత్త చందర్ గౌడ్, పరమేశ్వర్ గౌడ్, ఒరుగంటి వెంకటేష్ గౌడ్, మారం లక్ష్మారెడ్డి, చందుపట్ల వెంకటరెడ్డి, ఎంపాల సుధాకర్ రెడ్డి, మేకల నర్సింగ్ రావు, రేసు లక్ష్మారెడ్డి, అనుభయ్, శ్రీనివాస్ గౌడ్, రమేష్, విష్ణువర్ధన్ రెడ్డి, బచ్చు నగేష్ కుమార్ గుప్తా, అల్లు కమలాకర్, కందకట్ల రాధాకృష్ణారెడ్డి, మందాడి శ్రీనివాస్ రెడ్డి, బొంత సుధాకర్, పల్లె విజయ్ గౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఎండి సిరాజ్, బండారి దాస్ కుటుంబ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌కు కఠిన శిక్షలు...

## ▶▶ 8 మందికి జైలు, 10 మందికి సోషల్ సర్వీస్

## ▶▶ మేడ్చల్ ట్రాఫిక్ సీఐ మధుసూదన్




మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23):మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ నిందితులపై కఠిన చర్యలు తీసుకున్నట్లు మేడ్చల్ ట్రాఫిక్ సీఐ మధుసూదన్ తెలిపారు. ఈ తనిఖీల్లో 8 మందికి జైలు శిక్ష విధించగా, మరో 10 మందికి సోషల్ సర్వీస్ విభాగంలో విధులు కేటాయించినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మధుసూదన్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టప్రకారం నేరమని, అలాంటి చర్యలకు పాల్పడితే ఎలాంటి సడలింపులు ఉండవని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల అనేక అమాయకుల ప్రాణాలు పోతున్నాయని, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, రోడ్లపై ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అధిక వేగంతో వాహనాలు నడపడం, రాష్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. శీతాకాలం నేపథ్యంలో ఉదయం వేళల్లో పొగమంచు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున వాహనాలను తక్కువ వేగంతో నడపాలని, ప్రమాదాల నివారణ కోసం హెడ్లైట్లు ఉపయోగిస్తూ అత్యంత జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని సూచించారు.రోడ్డు భద్రతే లక్ష్యంగా ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను మరింత కఠినంగా కొనసాగిస్తామని, ప్రజల సహకారంతోనే ప్రమాదాలను తగ్గించగలమని ట్రాఫిక్ అధికారులు స్పష్టం చేశారు.

# కొలువుదీరిన పంచాయతీల కొత్త పాలకవర్గాలు

## కార్యదర్శులు, ప్రత్యేకాధికారుల సమక్షంలో ప్రమాణస్వీకారం













కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 23): కొడంగల్ మండలంలోని 25 గ్రామాల్లో కొత్త సర్పంచ్‌లు కొలువుదీరారు. పంచాయతీలకు కొత్త పాలకవర్గం ఏర్పడింది. పదవీ కాలం ముగిసిన రెండేళ్ల తర్వాత నూతన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు సోమవారం పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేకాధికారుల సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. పదవీ బాధ్యతలు చేపట్టిన సర్పంచ్‌లు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు వారిని పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.









# ‘మీ డబ్బు – మీ హక్కు’ ద్వారా క్లయిమ్ చేసుకోని సొమ్మును తిరిగి పొందండి....

### ★జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ వెల్లడి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(డిసెంబర్ 23):“మీ డబ్బు – మీ హక్కు’ ద్వారా క్లయిమ్ చేసుకోని సొమ్మును తిరిగి పొందండి అని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశము హాలు నందు జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ......... బ్యాంకులు, భీమా సంస్థలు, పోస్టాఫీసులలో క్లయిమ్ చేసుకోని సొమ్మును తిరిగి పొందేందుకు ప్రభుత్వం ‘మీ డబ్బు – మీ హక్కు’ ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. బ్యాంక్ ఖాతాలలో ఉన్న డిపాజిట్లు, భీమా సంస్థలలో మిగిలిపోయిన డబ్బులను సంబంధీకులు పొందేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం చేపట్టిందని, ఇందులో భాగంగా మంగళవారం ఉదయం 10 గం॥ల నుండి సాయంత్రం 4 గం॥ల వరకు ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో ఒక లక్షా 48 వేల 511 ఖాతాలలో 30.44 కోట్ల రూపాయలు నిల్వ ఉన్నాయని తెలిపారు. వాటిలో నుండి ఈ ప్రోగ్రాం మొదలు పెట్టినప్పటి నుండి 184 ఖాతాలలో కోటి అరవై లక్షలు ఖాతా దారులు తిరిగి పొందారని ,ప్రజల సొమ్ము ప్రజలకే చేరాలనే ఉద్దేశ్యంతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐ.ఆర్.డి.ఎ.ఐ., పి.ఎఫ్.ఆర్.డి.ఎ. డి ఎఫ్ ఎస్ వంటి జాతీయ స్థాయి సంస్థలు, బ్యాంకులు, భీమా సంస్థలు ఉమ్మడిగా ఈ శిబిరాలను నిర్వహిస్తున్నాయని, ప్రత్యేక శిబిరంలో ఆస్తుల క్లయిమ్ విధానంపై మార్గ నిర్దేశం ఇవ్వడం జరుగుతుందని, బ్యాంకులలో క్లయిమ్ చేయని డిపాజిట్లు ఉన్న వారు ఉద్గం వెబ్సైట్ ద్వారా వివరాలు పొందవచ్చని తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, డి ఆర్ ఓ మంగీ లాల్ , ఎల్ డి ఎం యాదగిరి, ఆర్ బి ఐ ఏ జి ఎం చేతన్ గోరేఖర్, యు బి ఐ, ఎస్ బి ఐ,తెలంగాణా గ్రామీణ బ్యాంకు, హైదరాబాద్ కో ఆపరేటివ్ బ్యాంక్ అధికారులు , జీవిత భీమా సమస్త అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గోనూర్ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలి...

- గ్రామ పాలకుడిగా పని చేయాలి
- అభివృద్ధికి నిధులు ఇస్తాం ప్రణాళికలు సిద్ధం చేసుకోండి
- తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి





తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23):గోనూరు గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని గ్రామ సర్పంచ్ కోటం మేఘమాలకు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సూచించారు.గోనూర్ సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యాన్ని మనోహర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామాలను పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కావలసిన నిధులను సమకూరుస్తానని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సువర్ణ, వార్డ్ సభ్యులు లక్ష్మీమ్మ, అశోక్ సుజాత, కవిత, నరేష్,అనంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయ భాస్కర్ రెడ్డి, గ్రామ యువకులు మల్లేష్, గోవింద్, యువకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాల స్థాయి నుంచే కష్టపడి చదవాలి అప్పుడే విజయాలు సాధ్యం...

### ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి





ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 23) : విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే కష్టపడి చదివితేనే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సూచించారు. పోచారం డివిజన్ పరిధిలోని కొర్రెముల జిల్లా పరిషత్ పాఠశాలలో దాత ఎన్ఆర్ఏ బైనగారి నరేష్ నిర్మించిన డైనింగ్ హాల్, సీసీ కెమెరాలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ... చదువుతో పాటు నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకుంటే ప్రపంచంలో ఏదైనా సాధించవచ్చని అన్నారు. కాలయాపనకు దూరంగా ఉండి కష్టపడి చదవాలని, లేదంటే క్రీడల్లో రాణించి ప్రతిభ చూపాలని సూచించారు. అప్పుడే విజయ తీరాలకు చేరుతామని తెలిపారు.కార్యక్రమానికి ముందు విద్యార్థినీలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం మక్తాలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జైనగారి నాగభూషణం, మాజీ జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ ఓరుగంటి వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ బొడ్డు వినోద నాగార్జున్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్, కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు, పాల్గొన్నారు.

# వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి : జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్




రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (డిసెంబర్22) : వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో రోడ్డు ప్రమాదాల నివారణ, భద్రత చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారించేందుకు పోలీస్, మున్సిపల్, నేషనల్ హైవే, అర్అండ్‌బి,ఆర్టీసీ అధికారులు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ప్రజలు అధికారులకు సహకరించాలని సూచించారు. ఏడాది కాలంగా జరిగిన రోడ్డు ప్రమాదాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా జరుగుతున్న ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదాలకు ముఖ్య కారణం అతివేగం, అజాగ్రత, మద్యం తాగి డ్రైవ్ చేయడమేనని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్స్ అన్ని పనిచేసేలా అధికారులు ఎప్పటికప్పుడు జాగ్రత్త తీసుకోవాలన్నారు. కళాశాల విద్యార్థులు, స్కూల్ పిల్లలకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలని తెలిపారు. రోడ్డు దాటే సమయంలో జాగ్రత్తలుపాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోఅర్అండ్‌బి, రవాణాశాఖ, నేషనల్ హైవే, ట్రాఫిక్, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్22) : చేవెళ్లలోని ఏరియా ఆసుపత్రిలో క్రిస్మస్ వేడుకలను మంగళవారం వైద్య సిబ్బంది ఎంతో ఘనంగా నిర్వహించుకున్నారు. క్రిస్మస్ కేక్ కట్ చేసుకుని ఒకరికొకరు తినిపించుకున్నారు. ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్లు లక్ష్మీకాత్‌రెడ్డి, స్వర్ణలత హాజరై కేక్ కట్ చేశారు. క్రైస్తవ సోదరులందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ నర్స్ రేణుక, నర్సింగ్ సూపరిండెంట్ పద్మ, స్టాఫ్ నర్స్ సునంద, సంధ్య, వినోద, సులోచన, కవిత, నవనీత, బీజేఆర్, పీఎంఆర్ నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# తుమ్మల పల్లి గ్రామ సర్పంచ్‌గా సాన సలీమ్ అర్షద్ అను నేను




జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( డిశంబర్: 23): మండల పరిధిలోని తుమ్మల పల్లి గ్రామ సర్పంచ్ సాన సలీమ్ అర్షధ్ పటేల్ ప్రమాణ స్వీకారం చేసిన తరువాత అమే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బల పార్చిన. సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉండి గణ విజయం సాధించిన నని సర్పంచ్ సాన సలీమ్ పటేల్ తెలిపారు. గ్రామాభివృద్ధి గత పది సంవత్సరాలుగా పాలించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని అమే విమర్శించారు. ప్రస్తుతం మన ఎమ్మెల్యే శంకరన్న అండదండలతో గ్రామాభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. నన్ను ఆదరించి అక్కున చేర్చుకుని భారీ మెజార్టీ తో గెలిపించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నేను ఈ రోజు నుండి గ్రామ పెద్దలు మరియు వార్డు సభ్యుల సహకారంతో గ్రామా న్ని అభివృద్ధి పనులు చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఏ ప్రభుత్వ పథకాలు వచ్చిన మొదట నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి లందిచేకురే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

సూర్య
www.suryaa.com
9
బుధవారం
24 డిసెంబర్ 2025

## మరుగున పడ్డ బంజారాల చరిత్రకు ప్రాణం పోస్తాం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బంజారా వీరులకు మరణం లేదని, మరుగున పడ్డ వారి చరిత్రను వెలికి తీసి ప్రాణం పోస్తామని బంజారా భారత్ ఫౌండర్ చైర్మన్ , మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ అన్నారు. మంగళవారం ఆయన బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో బంజారా భారత్ నేతలతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. గత నెల 20న న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఢిల్లీ ఆవో బంజారా బచావో నంగార కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించినట్లు తెలిపారు. బంజారాలు దేశ చరిత్రలో వీరులని కీర్తించారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య సమరంలో పోరాడి నేడు కేవలం ఓటర్లుగానే మిగిలిపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. వీరి చరిత్రను, బంజారా లు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి , ప్రధానమంత్రి కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులకు నివేదించటం జరిగిందన్నారు. అఖిలభారత బంజారా మహా సేవా సంఘం ద్వారా తమ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రతిష్టాత్మకమైన ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. కొత్త సంవత్సరంలో బంజారాల చైతన్యం కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. నూతన సర్పంచులకు సన్మానం, నాగార్జునసాగర్ హారం, సేవాలాల్ జయంతి , బంజారా భారత్ సెమినార్స్, రథయాత్ర, కోర్ కమిటీ మీటింగ్ లు వంటివి ముమ్మరంగా చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## పిగ్లీపూర్ గ్రామ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తా : సర్పంచ్ కోట ప్రభాకర్ రెడ్డి







అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23) : పిగ్లీపూర్ గ్రామ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ కోట ప్రభాకర్ రెడ్డి అన్నారు. సర్పంచ్ భాధ్యతలు చేపట్టాక ఆయన మంగళవారం పత్రిక విలేకరుల సమావేశం నిర్వహచారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను తన ప్రచారం సందర్భంగా ప్రజలను అడిగి తెలుసుకున్నానన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. సమిష్టి భాగస్వామ్యంతో ప్రజలు, అధికారుల సమన్వయంతో గ్రామ ప్రగతికి బాటలు వేస్తానన్నారు. పార్టీలకతీతంగా గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరచాలన్నారు. వార్డుల్లో ఏ సమస్య వచ్చినా ప్రజలు వార్డు మెంబర్ గాని, తన దృష్టికి గాని తీసుకొస్తే తక్షణ పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గ్రామాభివృద్ధికి అధిక నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు తమ పాలకవర్గం పాటుపడుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఏ నమ్మకంతో అయితే తమకు ఓటు వేసి గెలిపించారో ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఐదేళ్లపాటు ప్రజా సేవకుడిగా పనిచేస్తానన్నారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిపరిచి సమస్యలు లేని గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఎన్నికల అప్పుడే రాజకీయాలు చేయాలి తప్ప గెలిచాక గ్రామ అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామ ప్రగతికి బాటలు వేసేలా చర్యలు చేపెడుతామన్నారు. కలసి పనిచేస్తే ఏదైనా సాధ్యమవుతుందని ఎలాంటి విభేదాలకు తావు ఇవ్వకుండా సమిష్టి భాగస్వామ్యంతో ముందుకెళ్లి గ్రామాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమాల్లో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కృషి చేస్తాం

**- షాబాద్ సర్పంచ్ గుండాల అశోక్, ఉపసర్పంచ్ దండు రాహుల్ గుప్తా**

**-ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో సర్పంచ్, ఉపసర్పంచ్‌కు సన్మానం**



షాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23)షాబాద్ గ్రామాభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని షాబాద్ సర్పంచ్ గుండాల అశోక్, ఉపసర్పంచ్ దండు రాహుల్ గుప్తా అన్నారు. మంగళవారం షాబాద్‌లో ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలోని మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజల సహకారంతో పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షాబాద్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు సాయిరాం, సంఘం నాయకులు రమేష్, కిషోర్, మధన్, శివకుమార్, కృష్ణ, ప్రవీణ్, నర్సింహులు, సంఘమేశ్వర్, వెంకటరమణ, శ్రీనివాస్, రాకేష్ రాఘవేందర్, వెంకటేష్, సుబ్బరాజు, కృష్ణ విశాల్, మాణెమ్మ, దనమ్మ, బుచ్చమ్మ పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**-నియోజకవర్గ ఇన్చార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**

**- గుమ్మడవెల్లి సర్పంచ్ మహేష్ గౌడ్ కు అభినందనలు తెలిపిన కేఎల్ఆర్**



కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23): గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యాలు కావాలని మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు మంగళవారం కందుకూరు మండలం గుమ్మడవెల్లి నూతన

సర్పంచ్ పల్స మహేష్ గౌడ్, ఉప సర్పంచ్ సభావాత్ మౌనిక సంతోష్, వార్డు సభ్యులు ఉండేల తిరుమలేష్, గౌని మహేందర్, పల్స ప్రమీల, కామాటి యాదయ్య,నాయకులు కెఎల్ఆర్ ను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన నూతన పాలక వర్గాన్ని అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, మాజీ జడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, సీనియర్ నాయకులు పల్స జగన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఏకుల మహేందర్, నర్సింహా, యాదయ్య, మహేందర్, కిరణ్, సాధనాథ్, శ్రవణ్, వంశీ, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## బోడం పాటి శ్వేత అను నేను

**చౌదరి గూడెం గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన బోడం పాటి శ్వేత చంద్రబాబు గౌడ్..**

**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరైనరు.**



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( డిశంబర్:22): ఎమ్మెల్యే శంకరన్న మాట్లాడుతూ చౌదరి గూడెం గ్రామ సర్పంచ్ గా అత్యధిక మెజారిటీ తో గెలిచిన బొడ ము పాటి శ్వేత చంద్రబాబు గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ఇంత బారి మెజారిటీతో విజయం సాధించిన విజయానికి గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నేను మండల కేంద్రమైన చౌదరి గూడెం ను అన్ని హంగులతో అభివృద్ధికి కృషి చేస్త నని హామీ ఇచ్చారు. చౌదరి గూడెం ఆదర్శ గ్రామపంచాయతీ గా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే శంకరన్న తెలిపారు. ఈ గ్రామానికి అదనంగా ఇందిరమ్మ ఇళ్లు 100 ఇళ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు ఇక్కడ అధికంగా కేటాయిస్తానని ఆయన తెలిపారు. ఉప సర్పంచ్ గా అజ్జు ను ఘనంగా సన్మానించారు. అనంతరం శ్వేత చంద్రబాబు గౌడ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పాలించిన వారు ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని అమే విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే శంకరన్న బలపర్చిన సర్పంచ్ ను గ్రామస్థులు అధిక మెజారిటీతో విజయం సాధించిన నేను నా కృతజ్ఞతలు. నాకు కొండంత అండగా ఉన్న మన ప్రియతమ నాయకుడు మన ఎమ్మెల్యే శంకరన్న కు నా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏ ప్రభుత్వ పథకాలు వచ్చిన మండల కేంద్ర మైన చౌదరి గూడెం కు కేటాయించాలని సర్పంచ్ శ్వేత చంద్రబాబు గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అజ్జూ, వార్డు సభ్య లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి లక్ష్యంగా అహర్నిశలు కృషి చేయాలి

**-నూతన పాలకవర్గానికి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23): పరిపాలన ప్రజల శ్రేయస్సు కోసమే ఉండాలని గ్రామాభివృద్ధి లక్ష్యంగా అహర్నిశలు కృషి చేయాలని మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తూరు గ్రామపంచాయతీ సర్పంచ్, పాలక వర్గం సభ్యులు సబితా ఇంద్రారెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అభినందించి శుభాకాంక్షలు తెలుపుతూ.. గ్రామ సమస్యల పరిష్కారంలో అందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ మండల కృష్ణ, ఉపసర్పంచ్ రవికుమార్ రెడ్డి, డిసిసిబి బ్యాంకు మాజీ డైరెక్టర్ పొట్టి ఆనంద్, సీనియర్ నాయకులు మీగడ స్వామి, యాదగిరి గౌడ్, ఏ. కృష్ణ, ఎమ్ రాజు, ఎమ్ నిరంజన్, టి రాజు గౌడ్, బి నవీన్ కుమార్, దయ్యాల శ్రీనివాస్, వార్డు సభ్యులు రాధికా యాదగిరి,శంకర్,సుజాత రాజ్ కుమార్, రమేష్, తరుణ్, రమాదేవి వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ ఈవో ఆకస్మిక సందర్శన ..

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) కార్యనిర్వాహక అధికారి అనిల్ కుమార్ సింఘాల్ మంగళవారం హిమాయత్నగర్లోని టిటిడి బాలాజీ ఆలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. తనిఖీ సందర్భంగా, ఆయన ఆలయ పరిపాలన , సౌకర్యాలను సమీక్షించారు . ఏర్పాట్లను అంచనా వేయడానికి భక్తులతో సంభాషించారు. ఆలయ పూజారులు కూడా కార్యనిర్వాహక అధికారిని కలిసి వివిధ మతపరమైన మరియు పరిపాలనా అంశాలపై ఆయనకు వివరించారు.

## ఆహుతులను ఆకట్టుకున్న షాన్విశ్రీ నాట్య ప్రదర్శన అద్భుతం

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సాయంత్రం షాన్విక శ్రీ అత్యంత అద్భుతమైన నాట్య ప్రదర్శన నిర్వహించింది. ఈ నేపథ్యంలో ఆలయంలో ఆమె నాట్యం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది.

## నారాయణ పాఠశాలలో ఘనంగా రామానుజన్ జన్మదిన వేడుకలు

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : దిల్‌సుఖ్‌నగర్‌లోని నారాయణ ఉన్నత పాఠశాలలో ప్రముఖ గణితశాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం ఉత్సాహభరిత వాతావరణంతో నిండిపోయింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని రామానుజన్ చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు.వేడుకల్లో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ కె. కృష్ణవేణి మాట్లాడుతూ, విద్యార్థుల్లో సృజనాత్మకతను, విశ్లేషణాత్మక ఆలోచనా శక్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. గణితం పట్ల ఆసక్తి పెరిగి, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం మరింత బలపడుతుందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు గణితంలోని అద్భుతాలను ఆటపాటలు, నమూనా ప్రదర్శనలు, చిన్న నాటికల ద్వారా వివరించారు. గణిత సూత్రాలను సులభంగా అర్థమయ్యే విధంగా చూపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

సూర్య
10
బుధవారం
24 డిసెంబర్ 2025

# 27న లింగోజిగూడలో విగ్రహాల ఆవిష్కరణ

కర్మన్‌ఘాట్,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్, అంబేద్కర్ చౌరస్తా లో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంఈ నెల 27 (శుక్రవారం) సాయంత్రం 6.00 గంటలకు లింగోజిగూడ డివిజన్‌లో నిర్వహించనున్నారు.సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ విలువల పరిరక్షణకు ప్రతీకలైన ఈ మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం లింగోజిగూడ డివిజన్‌కు గర్వకారణంగా నిలవనుందని తెలిపారు.ఈ సందర్భంగా, తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మధు యశ్కి గౌడ్ లను మర్యాదపూర్వకంగా కలసి,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరుకావాలని జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి ఆహ్వానించడం జరిగింది.ఈ ఆహ్వాన కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు దేవరాజ్, కరుణ్ కుమార్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.ఈ మహత్తర కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## అభివృద్ధి చెందుతున్న రంగాల్లో నాణ్యమైన పరిశోధనలు ఆవిష్కరణలు




శంకర్పల్లి మేజర్ న్యూస్( డిసెంబర్ 23) అభివృద్ధి చెందుతున్న రంగాల్లో నాణ్యమైన పరిశోధనలు ఆవిష్కరణలు అంతర్జాతీయ అకాడమిక్ సహకారాన్ని ప్రోత్సహించాలని విశ్వవిద్యాలయ దృఢ సంకల్పానికి ఈ సదస్సు ప్రతీకగా నిలుస్తుందని ఇక్ఫాయి ఉపకులపతి ప్రొఫెసర్ టీ. కోటిరెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండలంలోని దొంతన్ పల్లి వద్దగల ఉన్న ఇక్ఫాయ్ యూనివర్సిటీలో అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాలయ దృఢ సంకల్పానికి ఇప్ఫాయి టెక్, హైదరాబాద్, “అంతర్జాతీయ సదస్సు కంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్‌లో (ఐ సి ఏ సి ఐ ఎం ఎల్) 26, 26, 2026 ప్రకటించిన అన్నారు. ఈ సదస్సు మార్చి 2627, 2026 తేదీల్లో, హైదరాబాద్‌లోని ఇక్ఫాయి ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రాంగణంలో జరగనుంది అన్నారు.

మేధస్సు మరియు మెషిన్ లెర్నింగ్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాల్లో నాణ్యమైన పరిశోధన, ఆవిష్కరణలు అంతర్జాతీయ అకాడెమిక్ సహకారాన్ని ప్రోత్సహించాలనే విశ్వవిద్యాలయ దృఢ సంకల్పానికి ఈ సదస్సు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.

రిజిస్ట్రార్ డా. ఎస్. విజయలక్ష్మి మాట్లాడుతూ, ఐసిఏ సీఐ ఎంఎల్–2026 సదస్సు అకాడెమిక్ అద్భుతత, బలమైన పరిశోధనా పరిపాలన మరియు అంతర్జాతీయ అనుసంధానంపై సంస్థ దృష్టికి అనుగుణంగా ఉందని పేర్కొన్నారు. ఈ సదస్సు ద్వారా ఇప్ఫాయి యొక్క శాస్త్రీయ ప్రతిష్ఠ మరియు గ్లోబల్ స్థాయి భాగస్వామ్యం మరింత పెరుగుతుందని ఆమె తెలిపారు.

ఇప్ఫాయి టెక్, హైదరాబాద్ డైరెక్టర్ ప్రొ. కె. ఎల్. నారాయణ మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాలు మరియు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ బ్లాక్‌చెయిన్ సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఇది సంస్థలోని బహుళశాఖీయ పరిశోధనా సంస్కృతిని ప్రతిబింబిస్తుందని ఆయన అన్నారు. కీ నోట్ ప్రసంగాలు, సాంకేతిక పత్రాల ప్రజెంటేషన్లు ఇంటరాక్టివ్ సెషన్ల ద్వారా ప్రపంచవ్యాప్తంగా అకాడెమిషియన్లు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు మరియు యువ శాస్త్రవేత్తలు ఈ సదస్సులో పాల్గొంటారనిపేర్కొన్నారు.ప్రొఫెసర్–ఇన్‌చార్జ్ ప్రొ. సందీప్ కుమార్ పాండా మాట్లాడుతూ, ఐసిఐసిఐఎం ఎల్–2026లో జర్మనీ, ఇటలీ, యూఏఈ దేశాల నుంచి అంతర్జాతీయంగా ఖ్యాతిగాంచిన నిపుణులు కీ నోట్ ఉపన్యాసాలు ఇవ్వనున్నారని తెలిపారు. అలాగే ఐఐటి రూర్కీ, ఎన్ఐటి మేఘాలయ వంటి ప్రముఖ భారతీయ సంస్థలకు చెందిన విశిష్ట విద్యావేత్తలు కూడా ఈ సదస్సులో పాల్గొంటారని చెప్పారు.సదస్సులోని అకాడెమిక్ కఠినత మరియు ప్రచురణ అవకాశాలపై మాట్లాడిన డా. పి. పవన్ కుమార్, విభాగాధిపతి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్, ఈ సదస్సు స్పష్టంగా నిర్వచించబడిన పత్రాల సమర్పణ మరియు పీర్–రివ్యూ ప్రక్రియను అనుసరిస్తుందని వివరించారు. అత్యుత్తమ నాణ్యత గల ఎంపికైన పత్రాలను టేలర్ అండ్ ఫ్రాన్సిస్ సంస్థ, సి ఆర్ సి ప్రెస్ ముద్రణకింద ప్రచురించనుందని, దీనివల్ల పరిశోధనలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు మరియు ప్రభావం లభిస్తుందని తెలిపారు.కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. పి. రోహిణి మాట్లాడుతూ, ఈ సదస్సులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, జనరేటివ్ ఏఐ నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, ఇంటెలిజెంట్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ లాట్ వంటి అత్యాధునిక రంగాలను కవర్ చేసే సాంకేతిక ట్రాక్‌లు ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు మరియు ప్రారంభ దశ పరిశోధకులకు ఈ సదస్సు ద్వారా విలువైన అనుభవం, నెట్‌వర్కింగ్ అవకాశాలు మరియు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు లభిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర డైరెక్టర్ ప్రొఫెసర్ సందీప్ కుమార్ కండోల్, ప్రొఫెసర్ రోహిణి, కంప్యూటర్ సైన్స్ అధిపతి పి డాక్టర్ ప్రవీణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## కోర్టు ఆవరణలో మినీ క్రిస్మస్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 23) : చేవెళ్ల మేజిస్ట్రేట్ కోర్టు కార్యాలయంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మొకరం నర్సింలు ఆధ్వర్యంలో మినీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కోర్టు న్యాయవాధి బృంగి శ్రీనివాసులు, సీనియర్ సివిల్ జడ్జీ దశరథ రామయ్య, జూనియర్ సివిల్ జడ్జీ ఉపాధ్యాయ విజయ్‌కుమార్‌లు హాజరై క్రిస్మస్ కేక్‌కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పండుగలు కులమతాలకతీతంగా జరుపుకోవాలని సూచించారు. కోర్టు ఆవరణలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మొకరం నర్సింలు మాట్లాడుతూ.... క్రిస్మస్ వేడుకలకు న్యాయవాధులందరూ సహకారం అందించారని, ప్రతియేటా కోర్టు ఆవరణలో క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ సూపరింటెండెంట్ యాదయ్య, క్రిష్ణవేణి, ఇందిర, బార్ అసోసియేషన్ కార్యదర్శి మహేష్‌గౌడ్, ఉపాధ్యక్షులు జి.కృష్ణ, న్యాయవాధులు పాండురంగారెడ్డి, గీతావనజాక్షి, చంద్రశేఖర్, కృష్ణగౌడ్, సత్యానందం,ప్రభాకర్‌రెడ్డి, గౌతంరెడ్డి, శేఖర్ తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా ఉండాలి

### జర్నలిస్ట్ శ్రీనివాస్ ను పరామర్శించిన సబితా ఇంద్రారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23): జర్నలి స్టులం దరికీ ప్రభుత్వం అండగా ఉండాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ జల్ పల్లి సాక్షి దినపత్రిక సీనియర్ జర్నలిస్ట్ కె శ్రీనివాస్ బిఎన్ రెడ్డి నగర్ లోని లైఫ్ కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. తోటి జర్నలిస్టుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మంగళవారం ఆస్పత్రికి వెళ్లి శ్రీనివాస్ ను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఎమ్మెల్యేతో పాటు పరమర్శించిన వారిలో అనంతల శ్రీనివాస్, బొల్లంపల్లి ఆంజనేయులు, జయంత్, అర్కాల కామేష్, రాజ్ కుమార్, రమేష్ తదితరులు ఉన్నారు.

## ఆశా సమస్యలువెంటనే పరిష్కరించాలి : రంగారెడ్డి జిల్లా ఆశా యూనియన్ అధ్యక్షురాలు కవిత

కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబరు 23): ఆశా సమస్యలు పరిష్కరించాలని ఆశా యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కవిత డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కందుకూర్. రాచులూరు. లేమూర్ పీహెచ్ సీల ముందు నిర్వహించారు. ధర్నాకు ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షురాలు కవిత పాల్గొని మాట్లాడుతూ... డిసెంబర్ నెల లెప్రసీ డబ్బులు అదనంగా కేటాయించాలని గతంలో ఉన్న పెండింగ్ బిల్లులు పల్స్ పోలియో, ఎన్నికల విధుల డబ్బులు వెంటనే చెల్లించాలని నిర్ణీత వేతనం ఇప్పటి ధరలకు అనుకూలంగా 18 వేలు ఇవ్వాలని అన్నారు. రాష్ట్రంలో లెప్రసీ సర్వే చేయాలని రాష్ట్రవ్యాప్తంగా జిల్లా అధికారులు ఆదేశాలు ఆదేశిస్తున్నారని ప్రజలకు సేవలు అందించడానికి ఆశ వర్కర్లు నిరంతరం సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. కానీ వస్తున్న సమస్య ఏమిటంటే డబ్బులు చెల్లిస్తారా లేదా అనేది అత్యంత పీహెచ్ సీ లలో మెడికల్ అధికారులు సర్వేకు సంబంధించిన అదనపు డబ్బుల పైన స్పష్టత ఇవ్వట్లేదని సర్వేకు డబ్బులు లేవని అంటున్నారని తెలిపారు. కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మాకు డబ్బులు చెల్లించాలని పైనుండి ఆదేశాలు రాలేదని అధికారులు అంటున్నారని, మరికొన్ని పీహెచ్ సీలలో మీరైతే సర్వే చేయండి తర్వాత ఇస్తాము చూస్తాము అని దాటవేస్తున్నారని అన్నారు. ఒక్కొక్క పీహెచ్ సీలో ఒక్కొక్క రకంగా అధికారులు చెబుతున్న పరిస్థితి చూస్తుంటే దీనివల్ల జిల్లాలో ఆశా వర్కర్లు తీవ్రమైన ఆందోళన నెలకొందన్నారు. ప్రతి సంవత్సరంలో సర్వేకు సంబంధించిన డబ్బులకు రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తుందని ఆశలకు డబ్బులు ఇవ్వకుండా మోసం చేయాలని చూస్తుందన్నారు. నేటికీ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం చెల్లించడం లేదని నేటికీ కనీస వేతనం నిర్ణయం చేయలేదన్నారు.



నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగి, చాలుచాలని పారితోషకాలతో ఆశలు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ఆశాలకు కనీస వేతనం 18 వేల నిర్ణయం చేసి ఆశలని ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందన్నారు. చెల్లించే డబ్బును కూడా ఎగ్గొట్టడం చూడడం అన్యాయం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలక్షన్ డ్యూటీలు చేసిన ఆశలకు అత్యధిక మండలాలలో ఇంకా డబ్బులు చెల్లించ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో పెట్టిన డిమాండ్లను పరిష్కారం చేయలేదని వీటన్నిటిని పరిష్కారం చేయాలని ఈనెల 27న కలెక్టర్ ఆఫీస్ దగ్గర జరిగే ధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు శేఖర్, ఆశ మండల అధ్యక్షురాలు అండాలు, కార్యదర్శి శ్రీలత, ఉపాధ్యక్షులు సంధ్య, ఐలమ్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రంగనాథస్వామి దేవస్థానం హుండీల ఆదాయం రూ.2.64 లక్షలు...



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23) : జిహెచ్ఎంసి పోచారం సర్కిల్ పరిధిలోని యంనంపేట్ శ్రీ రంగనాథస్వామి దేవస్థానం హుండీల ఆదాయం రూ.2 లక్షల 64 వేల 873 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎల్.భాగ్యలక్ష్మి తెలిపారు. మంగళవారం దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో, పోలీసు శాఖ భద్రత మధ్య భక్తుల సమక్షంలో ఆలయ హుండీల లెక్కింపు నిర్వహించినట్లు ఆమె వెల్లడించారు. భక్తులు స్వామివారికి సమర్పించిన కానుకలతో ఈ ఆదాయం లభించిందని తెలిపారు. హుండీల లెక్కింపు ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా చేపట్టామని, వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు వినియోగిస్తామని పేర్కొన్నారు.

## ఆదర్శ వార్డుగా అభివృద్ధి చేస్తా

### 2వ వార్డు మెంబర్ యంపల్ల తిరుమల్‌రెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23) : మండలంలోని నోముల గ్రామ 2వ వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని, 2వ వార్డు మెంబర్‌గా ఎన్నికైన యంపల్ల తిరుమల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన సూర్య మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ.. ప్రజల సహకారంతో వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని అన్నారు. వార్డులో మౌలిక వసతులతో పాటు, నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. గ్రామంలో ఐదు వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించిన ఆ వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న స్థానిక ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం అంతా కలిసి కట్టుగా పనిచేసి మండల జడ్పీటిసి, లింగంపల్లి, నోముల ఎంపిటిసి స్థానాన్ని గెలిపించుకోవాలని ఆయన కోరారు.